
# దేవుని వద్దకు దారి





All scriptures are taken from the Telugu Bible with permission from the Bible Society of India.

# ఈలోకాన్ని, సకల జీవుల్ని దేవుడే సృజించాడు

“ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను.” – ఆది *1:1*

“ఏలయనగా ఆకాశమందున్నవియు భూమియందున్నవియు ..... సర్వమును ఆయనయందు సృజింపబడెను. –కొలొస్స. *1:16*

“భూమ్యాకాశములను సృజించిన యెహోవా చేత మీరు ఆశీర్వదింపబడినవారు. ఆకాశములు యెహోవా వశము. భూమిని ఆయన నరుల కిచ్చియున్నాడు.”

–కీర్తన *115:15–16*

దేవుడు భూమిని మానవుని కిచ్చినప్పుడు అది పరిపూర్ణంగా వుంది. అయితే, తరువాత ఏం జరిగిందో తెలుసుకోవాలంటే, ఈ చిన్న పుస్తకం చదవండి.

# దేవుడు మనల్ని సృజించాడు



దేవుడు – మన స్వరూపమందు మన పోలికె చొప్పున నరులను చేయుదము; వారు...... సమస్త భూమిని భూమి మీద ప్రాకు ప్రతి జంతువును ఏలుదురు గాకనియు పలికెను.

–ఆది *1:26*

# నరుడు జీవాత్మ అయ్యాడు



“దేవుడైన యెహోవా నేలమంటితో నరుని నిర్మించి వాని నాసికారంధ్రములలో జీవవాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను.”

– ఆది *2: 7*

“మరియు దేవుడైన యెహోవా – నరుడు ఒంటరిగా నుండుట మంచిది కాదు; వానికి సాటియైన సహాయమును వానికొరకు చేయుదుననుకొనెను.......” “అప్పుడు దేవుడైన యెహోవా ఆదామునకు గాఢనిద్ర కలుగజేసి అతడు నిద్రించినప్పుడు అతని ప్రక్కటెముకలలో ఒకదానిని తీసి ఆ చోటును మాంసముతో పూడ్చివేసెను. తరువాత దేవుడైన యెహోవా తాను ఆదాము నుండి తీసిన ప్రక్క టెముకను స్త్రీనిగా నిర్మించి ఆమెను ఆదాము నొద్దకు తీసికొని వచ్చెను.”

– ఆది *2: 18, 21–22*

(★ జీవాత్మ అంటే, మనం నిత్యం ఎక్కడో ఉంటామని అర్థం)

# ఆదాము హవ్వలు దేవునికి అవిధేయులయ్యారు



సాతాను స్వరాన్ని మనం వినకూడదు.

“మరియు దేవుడైన యెహోవా నరుని తీసికొని ఏదెను తోటను సేద్యపరచుటకును దాని కాచుటకును దానిలో ఉంచెను. మరియు దేవుడైన యెహోవా – ఈ తోటలో నున్న ప్రతి వృక్ష ఫలములను నీవు నిరభ్యంతరముగా తినవచ్చును; అయితే మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్షఫలములను తినకూడదు నీవు వాటిని తిను దినమున నిశ్చయముగా చచ్చెదవని నరుని కాజ్ఞాపించెను.” – ఆది 2:15,17

సాతాను, (దెయ్యం అని కూడా పిలువబడే) స్వరం దేవుని అధికారాన్ని ప్రశ్నించింది. ఒక అబద్ధాన్ని చెప్పింది.

“అందుకు సర్పము – మీరు చావనే చావరు; అని ఆ స్త్రీతో చెప్పగా, స్త్రీ ఆ వృక్షము ఆహారమునకు మంచిదియు, కన్నులకు అందమైనదియు, వివేకమిచ్చు రమ్యమైనదియునై యుండుట చూచినప్పుడు, ఆమె దాని ఫలములలో కొన్ని తీసికొని తిని తనతో పాటు తన భర్తకును ఇచ్చెను, అతడు కూడా తినెను.

–ఆది *3:4,6*

# ఆదాము హవ్వలు ఆ తోటలో ఏమాత్రం ఉండలేకపోయారు



"దేవుడైన యెహోవా అతడు ఏ నేల నుండి తీయబడెనో దాని సేద్యపరచుటకు ఏదెను తోటలో నుండి అతని పంపివేసెను. అప్పుడాయన ఆదామును వెళ్లగొట్టి ఏదెను తోటకు తూర్పు దిక్కున కెరూబులను, జీవ వృక్షమునకు పోవు మార్గమును కాచుటకు ఇటు అటు తిరుగుచున్న ఖడ్గజ్వాలను నిలువబెట్టెను.

–ఆది *3:23,24*

## ఆదాము హవ్వలు పాపం చేసిన ఆ రోజు మానవజాతికి ఎంతో విచారకరమైనది



“ఒక మనుష్యుని ద్వారా పాపమును, పాపము ద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో, ఆలాగుననే మనుష్యులందరు పాపము చేసినందున మరణము అందరికి సంప్రాప్తమాయెను.”

–రోమా *5:12*

## జ్ఞాపకముంచుకోండి!

ప్రతి మనిషి పాప స్వభావంతో జన్మించాడు. పాపం ద్వారా మరణం సంప్రాప్తిస్తుంది. గనుక ఏదో ఒక రోజున అతడు మరణించాల్సి వుంటుంది. రోమా 5:12 మళ్లీ చదువుకోండి.

# పాపం నుండి మనల్ని తప్పించడానికి దేవుని పథకం తన అద్వితీయ కుమారుణ్ని పంపడమే!



"ఆమె యొక కుమారుని కనును; తన ప్రజలను వారి పాపముల నుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు యేసు అను పేరు పెట్టుదువనెను."

–మత్తయి *1:21*

మానవ జాతిలో ప్రవేశించడానికి దేవుని కుమారుడు ఒక మానవ శిశువుగా అవతరించాల్సి వచ్చింది. "ఏలయనగా దేవత్వము యెక్క సర్వ పరిపూర్ణత శరీరముగా క్రీస్తునందు నివసించుచున్నది."

–కొలొస్స *2:9*

# యేసు – మానవ రూపంలో ఉన్న దేవుడు 

"ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవుని యొద్ద ఉండెను, వాక్యము దేవుడై యుండెను. ఆ వాక్యము శరీరధారియై..... మన మధ్య నివసించెను."

– *యోహాను 1:1,14.*

'ఇదిగో కన్యక గర్భవతియై కుమారుని కనును. ఆయనకు ఇమ్మానుయేలను పేరు పెట్టుదురు అని ప్రభువు తన ప్రవక్త ద్వారా పలికిన మట నెరవేరునట్లు ఇదంతయు జరిగెను. ఇమ్మానుయేలను పేరునకు.....దేవుడు మనకు తోడని అర్థము."

– మత్తయి 1:22,23

"ఏలయనగా మనకు శిశువు పుట్టెను మనకు కుమారుడు అనుగ్రహింపబడెను అతని భుజము మీద రాజ్యభారముండును. ఆశ్చర్యకరుడు ఆలోచనకర్త బలవంతుడైన దేవుడు నిత్యుడగు తండ్రి సమాధాన కర్తయగు అధిపతి అని అతనికి పేరు పెట్టబడును."

–*యెషయా 9:6*

# యేసుక్రీస్తు మన సంపూర్ణ బల్యర్పణ

"పాప మెరుగని ఆయనను మన కోసము పాపముగా చేసెను"

*– 2 కొరింథీ 5:21*



"ఆయన పాపము చేయలేదు." – 1 పేతురు 2:22.

మానవుడర్పించే ఏ బలి అయినా పాపాన్ని పోగొట్ట గలిగినంత పరిపూర్ణమైనది కాదు.

"ఏలయనగా ఎడ్లయొక్కయు మేకల యొక్కయు రక్తము పాపములను తీసి వేయుట అసాధ్యము."

*– హెబ్రీ 10:4*

యేసే దేవుని గొర్రె పిల్ల – ఇదిగో లోక పాపమును మోసికొనిపోవు దేవుని గొర్రెపిల్ల.

*–యోహాను 1:29*

# మనల్ని రక్షించడానికి యేసు తన ప్రాణమిచ్చాడు




క్రూర మానవులు యేసును ద్వేషించి, సిలువ కొయ్యపై మేకులతో ఆయన్ను బంధించారు. అయితే ఆయన మరణం దైవ సంకల్పం ప్రకారమే జరిగింది. నిన్ను, నన్ను మన పాపాల నుండి కాపాడేందుకే యేసు తన యిష్టపూర్వకంగానే ప్రాణమర్పించాడు. "ఎవడును నా ప్రాణము తీసికొనడు; నా అంతట నేనే దాని పెట్టుచున్నాను; దాని పెట్టుటకు నాకు అధికారము కలదు, దాని తిరిగి తీసికొనుటకును నాకు అధికారము కలదు; అని యేసు చెప్పాడు." – యోహాను *10:18*

"అమూల్యమైన రక్తము చేత, అనగా నిర్దోషమును నిష్కళంకమునగు గొర్రెపిల్ల వంటి క్రీస్తు రక్తము చేత విమోచింపబడితిరని మీరెరుగుదురు గదా." – *1* పేతురు *1:19*

అన్న విషయం దేవుని గొర్రెపిల్ల రక్తం ద్వారా మనకు గుర్తు చేయబడుతోంది. మరే బల్యర్పణ మన పాపాన్ని పరిహరించ లేదు."యేసుక్రీస్తు యొక్క శరీరము ఒక్కసారియే అర్పింపబడుట చేత....మనము పరిశుద్ధ పరచబడియున్నాము." –హెబ్రీ *10:10*

‘………ఆయన రక్తము వలన యిప్పుడు నీతిమంతులముగా తీర్చబడి……ఆయన ద్వారా ఉగ్రత నుండి రక్షింపబడుదుము.

యేసుతో సిలువ వేయబడిన ఒక దొంగ యేసు నీవు నీ రాజ్యము లోనికి వచ్చినప్పుడు నన్ను జ్ఞాపకము చేసుకొనుమనెను.



ఈదొంగ యేసును విశ్వసించి రక్షించబడ్డాడు. “నేడు నీవు నాతో కూడా పరదైసులో ఉందువని నిశ్చయముగా నీతో చెప్పుచున్నాను అని యేసు పలికెను.

ఇంకొక దొంగ యేసును నమ్మలేదు. అందువల్ల అతడు రక్షింపబడలేదు. “మనమింకను పాపులమై (దేవునికి అవిధేయులమై) యుండగానే క్రీస్తు మన కొరకు చనిపోయెను.” – రోమా *5:8*

# దేవుని కుమారుని విశ్వసించిన వారందరూ జీవం కలిగి ఉంటారు

"దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను.
కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టినవాని యందు విశ్వాసముంచు
ప్రతివాడును నశింపక నిత్యజీవము
పొందునట్లు ఆయనను అనుగ్రహించెను."

–యోహాను *3:16*

"ఆయన మనలను అంధకారసంబంధమైన అధికారములో నుండి విడుదల చేసి, తాను ప్రేమించిన తన కుమారుని యొక్క రాజ్య నివాసులనుగా చేసెను."

–కొలొస్స *1:13,14*

విమోచన అంటే, మనం మళ్లీ వెల పెట్టి కొనబడ్డామని అర్థం.

# ‘ఆయన లేచాడు’



దూత ఆ స్త్రీలను చూచి – మీరు మీరు భయపడకుడి, సిలువ వేయబడిన యేసును మీరు వెదకుచున్నారని నాకు తెలియును. ఆయన ఇక్కడ లేడు; తాను చెప్పినట్టే ఆయన లేచియున్నాడు.

–మత్తయి *28:5,6*

# యేసు మృతులలో నుండి సజీవుడై లేచాడు

మృతుడనైతిని గాని ఇదిగో యుగయుగములు సజీవుడనైయున్నాను. మరియు మరణము యొక్కయు పాతాళలోకము యొక్కయు తాళపు చెవులు నా స్వాధీనములో ఉన్నవి. – ప్రకటన *1:18.*


"నేను జీవించుచున్నాను, గనుక మీరును జీవింతురు." – యోహాను *14:19*

క్రీస్తు మరణాన్ని జయించడం వల్ల మరణపు తాళం చెవులు ఆయన స్వాధీనంలో ఉన్నాయి గనుక మనం మరణానికి భయపడాల్సిన అవసరం లేదు "నాకు భయము సంభవించు దినమున నిన్ను ఆశ్రయించుచున్నాను." – కీర్తన *56:3*

యేసు నిన్ను కాపాడగలడు, ఆయన నీకోసం ప్రార్థిస్తున్నాడు.

"ఈయన నిరంతరము ఉన్నవాడు........ ఈయన తన ద్వారా దేవుని యొద్దకు వచ్చు వారి పక్షమున, విజ్ఞాపనము చేయుటకు నిరంతరము జీవించుచున్నాడు." – హెబ్రీ *7:24,25*

# నీవు, నేను నిత్యజీవం పొందగలం




నీవు ఏ దారిన వెళ్తున్నావు?

దేవుని యందలి నిత్య జీవానికి దారి యేసుక్రీస్తే.

సాతాను నిత్య మరణానికి మార్గం.

ఈ బాలుడు నిత్య జీవం కోసం సరైన నిర్ణయం చేసుకున్నాడు.

# నీవు కోరుకొనేదేమిటి ?

"మీరెవరిని సేవించెదరో నేడు మీరు కోరుకొనుడి." – యెహోషువ 24:15.

"కాబట్టి నీవును నీ సంతానమును బ్రదుకుచు ...... జీవమును కోరుకొనుడి."

– ద్వితీ. *30:19*

# యేసే నిత్యజీవానికి దారి


"మరి ఎవరి వలనను రక్షణ కలుగదు; ఈ నామముననే మనము రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద.........మరి ఏ నామమున రక్షణ పొందలేము."

– *అపొ 4:12*

"నేను నేనే యెహోవాను, నేను తప్ప వేరొక రక్షకుడు లేడు."

– *యెషయా 43:11*

# నిత్యజీవం కావాలంటే మనం యేసునే ఎందుకు ఎంచుకోవాలి?



1. వచ్చిన వాడు క్రీస్తు.

"వారికి జీవము కలుగుటకు నేను వచ్చితిని."

- *యోహాను 10:10*

2. మనల్ని ప్రేమించి, మన కోసం మరణించిన వాడు క్రీస్తే. "నన్ను ప్రేమించి, నా కొరకు తన్ను తాను అప్పగించుకొనిన దేవుని కుమారుని...... జీవించుచున్నాను"

– *గలతీ 2:20*

మనలాగే మరణం ద్వారా యేసు రక్తమాంసములు గల మానవుడయ్యాడు.

"…….అపవాదిని మరణము ద్వారా నశింపజేయుటకును, జీవితకాలమంతయు మరణభయము చేత దాస్యమునకు లోబడిన వారిని విడిపించుటకును, ఆయన కూడ రక్తమాంసములలో పాలివాడాయెను." –హెబ్రీ *2:14,15*

3. మన పాపాలను యేసు రక్తమే పరిహరిస్తుంది.

"రక్తము దానిలో నున్న ప్రాణమును బట్టి ప్రాయశ్చిత్తము చేయును." - లేవీ *17:11*

"అప్పుడు ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపము నుండి మనలను పవిత్రులనుగా చేయును." - *1* యోహాను *1:7*

"ఆ కుమారుని యందు మనకు విమోచనము……. కలుగుచున్నది.
- కొలొస్స *1:14*

# యేసు మరణం నుండి తిరిగి లేచాడు



"....మృతులలో నుండి లేచిన క్రీస్తు ఇకను చనిపోడనియు, మరణమునకు ఇకను ఆయన మీద ప్రభుత్వము లేదనియు....... నమ్ముచున్నాము"

– రోమా *6:9*

"జీవించువారికమీదట తమ కొరకు కాక, తమ నిమిత్తము మృతిపొంది తిరిగి లేచిన వారి కొరకే జీవించుటకు ఆయన అందరికొరకు మృతిపొందెననియు నిశ్చయించుకొనుచున్నాను."

– *2 కొరింథీ 5:15*

"నేను జీవించుచున్నాను గనుక మీరును జీవింతురు." – యోహాను 14:19

5. శాశ్వత జీవానికి లేపబడాలంటే

(నిత్యం బ్రతకాలంటే) క్రీస్తు ఆత్మను మనం కలిగి ఉండాలి.

"....మీ యందున్న క్రీస్తు, మహిమ నిరీక్షణయై యున్నాడు." - కొలొస్స *1:27*

"మృతులలో నుండి యేసును లేపిన వాని ఆత్మ మీలో నివసించిన యెడల మృతులలో నుండి క్రీస్తు యేసును లేపిన వాడు చావునకు లోనైన మీ శరీరములను కూడ మీలో నివసించుచున్న తన ఆత్మద్వారా జీవింపజేయును." - రోమా *8:11*

క్రీస్తు ఆత్మ మీలో నివసిస్తుందని గట్టిగా నమ్ము. "ఎవడైనను క్రీస్తు ఆత్మ లేనివాడైతే వాడాయన వాడుకాడు." –రోమా *8:9*

# నిత్య జీవాన్ని ఎలా పొందగల్గుతారు

24వ పేజీలో ఉన్న మార్గదర్శక సూత్రాలను పాటించండి.



తన చేష్టల వలన బాలుడు గుర్తింపబడతాడు
– సామె *20:11*

“యేసు నన్ను ప్రేమించాడని నాకు తెలుసు.
బైబిలు ఈ విషయమే చెబుతోంది.......”

# యేసు చిన్న పిల్లలందరిని ప్రేమిస్తున్నాడు



"యేసు వారిని తన యొద్దకు పిలిచి – చిన్న బిడ్డలను ఆటంకపరచక వారిని నా యొద్దకు రానియ్యుడి. దేవుని రాజ్యము ఈలాటివారిది" –లూకా *18:16*

"ఆలాగుననే, ఈ చిన్నవారిలో ఒకడైనను నశించుట పరలోకమందున్న మీ తండ్రి చిత్తము కాదు." – మత్తయి *18:14*

నీ వెవరివైనా ఎక్కడున్నా ఫరవాలేదు, యేసు నిన్ను ప్రేమిస్తున్నాడు. నీ కోసం చనిపోయాడు. యేసుకు నీ ప్రేమ కావాలి. ఆయన్ని ప్రేమించడం ద్వారా నీవు ఆ ప్రేమను చూపించవచ్చు.

"మీరు నన్ను ప్రేమించిన యెడల నా ఆజ్ఞలను గైకొందురు." – యోహాను *14:15*

# దేవుని వద్దకు నీ దారి ఎలా తెలుసుకోగలవు?

1. నీవు పాపివని (ఆయనకు అవిధేయుడవయ్యావని) అంగీకరించు.

“అందరును పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు.

– *రోమా 3:23.*

2. యేసుక్రీస్తు ద్వారా దేవుని వద్దకు రండి.

“దేవుడొక్కడే, దేవునికిని నరులకును మధ్యవర్తియు ఒక్కడే; ఆయన క్రీస్తు యేసను నరుడు.”

–*1 తిమోతి 2:5*

“ఈయన తన ద్వారా దేవుని యొద్దకు వచ్చు వారి ...... సంపూర్ణముగా రక్షించుటకు శక్తిమంతుడై యున్నాడు.” – *హెబ్రీ 7:25*

“.... నాయొద్దకు వచ్చు వానిని నేనెంత మాత్రమును త్రోసివేయను” అని యేసు చెప్పుచున్నాడు.

– *యోహా 6:37*

# నీ పాపాల కోసం పశ్చాత్తాప పడు

(పశ్చాత్తాపం అంటే, మనస్తాపం చెంది పాపం చేయకుండా ఉండడం)

"…. మీ పాపములు తుడిచివేయబడు నిమిత్తమును మారు మనస్సు నొంది తిరుగుడి."

– *అపొ. 3:20*

"….యెవడును నశింపవలెనని……. అందరు మారు మనస్సు పొందవలెనని కోరుచు, మీ యెడల దీర్ఘశాంతముగలవాడైయున్నాడు.

– *2 పేతురు 3:9.*

4. యేసుతో నీ పాపాలను ఒప్పుకో.

(ఒప్పుకోవడం అంటే చెప్పుకోవడం, అంగీకరించడం)



ఈ క్రింది గీతల్లో 1 యోహాను 1:9 వచనాన్ని అంటే ప్రార్థించే
హస్తాల్లో ఉన్న వాక్యం వ్రాయండి.

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

5. నీ పాపాల్ని విడిచి (విడిచి పెట్టడం అంటే వదిలి వేయడం).

"అతిక్రమములను దాచి పెట్టుకొనువాడు వర్ధిల్లడు వాటిని ఒప్పుకొని విడిచిపెట్టువాడు కనికరము పొందును. – సామె *28:13*

"కీడు చేయుట మాని మేలు చేయుము." – కీర్తనలు *37:27*

# యేసుని విశ్వసించు



"యేసు ప్రభువుని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల, నీవు రక్షింపబడుదువు." – రోమా *10:9*

''మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు; ఇది మీ వలన కలిగినది కాదు, దేవుని వరమే. – ఎఫెసీ *2:8,9*

"ప్రభువైన యేసుక్రీస్తు నందు విశ్వాసముంచుము, అప్పుడు నీవును నీ యింటి వారును రక్షణ పొందుదురు."

– అపొ. *16:31*

# నీ హృదయంలోకి, జీవితంలోకి యేసును స్వీకరించు.



"ఇదిగో నేను తలుపు నొద్ద నిలుచుండి తట్టుచున్నాను. ఎవడైనను నా స్వరము విని తలుపు తీసిన యెడల, నేను అతని యొద్దకు వచ్చి అతనితో నేనును, నాతో కూడ అతడును భోజనము చేయుదుము." - ప్రకటన *3:20*

"తన్ను ఎందరంగీకరించిరో వారందరికి, అనగా తన నామమునందు విశ్వాసముంచిన వారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను." - యోహాను *1:12*

# ఓ ప్రార్థన

ఇంతదాకా నీవు గనుక ప్రార్థించకపోతే, ఇప్పుడు ప్రార్థించడానికి సహాయం అవసరమైతే, ఈ క్రింది ప్రార్థనను మార్గదర్శకంగా ఉంచుకో.



ప్రియ యేసు ప్రభువా!

నా పాపాలను తొలగించడానికి సిలువపై మరణించి నందుకు వందనాలు. నేను చేసిన తప్పుడు పనులను బట్టి విచారిస్తున్నాను. నా హృదయంలో ప్రవేశించి, శాశ్వతంగా నివసించమని కోరుకుంటున్నా. నా హృదయాన్ని శుద్ధీకరిస్తావని ఇప్పుడే నిన్ను నమ్ముకొంటున్నా. నా రక్షకుడిగా, ప్రభువుగా యిప్పుడే నిన్ను స్వీకరిస్తున్నా.

యేసు నామమున, ఆమేన్.

# నీ హృదయంలో యేసు ఉన్నట్లయితే నీవు క్షేమంగా ఉంటావు

"– దేవుడు మనకు నిత్య జీవమును దయచేసెను; ఈ జీవము ఆయన కుమారుని యందున్నది.
– 1 యోహా 5:11,12

"నా మాట విని నన్ను పంపిన వాని యందు విశ్వాసముంచువాడు నిత్య జీవము గలవాడు; వాడు తీర్పులోనికి రాక మరణములోనుండి జీవములోనికి దాటి యున్నాడు."
– *యోహాను 5:24*


"ఈ దేహమును విడిచిపెట్టి ప్రభువు నొద్ద నివసించుటకు యిష్టపడు చున్నాము." (2 కొరింథీ 5:8)
"మీ యందున్న క్రీస్తు, మహిమ నిరీక్షణయైయున్నాడు" *(కొలొస్స 1:27)*.

నీ పాపాల్ని క్షమించమని యేసును కోరినట్లయితే, యేసును నీ రక్షకునిగా విశ్వసించినట్లయితే, నీ పేరుని ఇక్కడ వ్రాయి.

.............................................................................................

# యేసును ఎలా అనుసరిస్తూ ఉండాలి?





బైబిల్లోని (దేవుని వాగ్దాన) వచనాల్ని ప్రతిరోజు చదివి హృదయంలో పదిల పర్చుకోండి. ప్రత్యేక వచనాల్ని కంఠస్థం చేసుకోండి. అవి మీకు సహాయపడతాయి. (ఈ చిన్న పుస్తకంలో అలాంటివి ఎన్నో ఉన్నాయి).

"దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతి యందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమై యున్నది."

*– 2 తిమోతి 3:16*

# ఏ వేళనయినా ప్రార్థనలో యేసుతో మాట్లాడు



జీవితంలో మంచి వాటన్నిటిని బట్టి దేవునికి కృతజ్ఞతలు చెల్లించు. ఆయన నీ కోసం చేసిన వాటిని బట్టి ఆయన్ను స్తుతించు. నీ అవసరాలేవైనా ఉంటే వాటిని గురించి ప్రార్థించు. యేసు నామములో ప్రార్థించు.

"ఆయన చిత్త ప్రకారం మీరేమి అడిగినా ఆయన వింటాడు."

*– 1 యోహాను 5:14.*

"మీరు తండ్రిని నా పేరట ఏమి అడిగినను ఆయన మీకు అనుగ్రహించును." *– యోహాను 16:23.*

"ఒకని కొరకు ఒకడు ప్రార్థన చేయుడి." *యాకోబు 5:16*

"మిమ్మును హింసించు వారి కొరకు ప్రార్థన చేయుడి."

*– మత్తయి 5:44*

# యేసు శిష్యులకు నేర్పిన ప్రార్థన

ఈ విధంగా ప్రార్థించమని యేసు తన శిష్యులకు చెప్పాడు.

"పరలోక మందున్న మా తండ్రీ, నీ నామము పరిశుద్ధ పరచబడుగాక! నీ రాజ్యము వచ్చుగాక, నీ చిత్తము పరలోక మందు నెరవేరుచున్నట్లు భూమి యందును నెరవేరునుగాక, మా అనుదినాహారమును నేడు మాకు దయచేయుము. మా రుణస్థులను మేము క్షమించి యున్న ప్రకారము మా రుణములు క్షమించుము! మమ్మును శోధనలోకి తేక దుష్టుని నుండి మమ్మును తప్పించుము. ఎందుకంటే, రాజ్యమును, బలమును, మహిమయు నీదే."

– మత్తయి *6:9-13*

(ఈ ప్రార్థన కంఠస్థం చేయాలి. విశ్వాసులు తరచు బిగ్గరగా ఈ ప్రార్థన చేయాలి).

# మనం ఎలా జీవించాలో దేవుని పది ఆజ్ఞలు బోధిస్తున్నాయి

నిర్గమకాండము 20 వ అధ్యాయము

మొదటి నాలుగు దేవుని పట్ల మన ప్రేమను గురించినవి.

1. నేను తప్ప వేరొక దేవుడు నీకుండ కూడదు.
2. దేని రూపమునయినను విగ్రహమునయినను, నీవు చేసికొనకూడదు. వాటికి సాగిలపడకూడదు, వాటిని పూజింపకూడదు.
3. నీ దేవుడైన యెహోవా నామమును వ్యర్థముగా ఉచ్చరింప కూడదు.
4. విశ్రాంతి దినమును పరిశుద్ధ దినముగా ఆచరించుటకు జ్ఞాపకముంచుకొనుము.

మిగతా ఆరు సాటి మానవుడి పట్ల మన ప్రేమను గురించినవి.

# పది ఆజ్ఞలు

5. నీ తండ్రిని, నీ తల్లిని సన్మానింపుము.

6. నరహత్య చేయకూడదు.

7. వ్యభిచరింప కూడదు.

8. దొంగిల కూడదు.

9. నీ పొరుగు వాని మీద అబద్ధ సాక్ష్యము పలుక కూడదు.

10. నీ పొరుగు వానిదేదైనా ఆశింపకూడదు.

## దేవునికి లోబడి వుంటే, ప్రార్థనలకు జవాబు లభిస్తుంది

"మనమాయన ఆజ్ఞలను గైకొనుచు ఆయన దృష్టికి ఇష్టమైనవి చేయుచున్నాము గనుక, మనమేమి అడిగినను అది ఆయన వలన మనకు దొరుకును." – 1 యోహాను 3:22


# రెండు గొప్ప ఆజ్ఞలు

## దేవుని పట్ల ప్రేమ

"నీ పూర్ణ హృదయముతోను నీ పూర్ణాత్మతోను నీ పూర్ణ మనస్సుతోను నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెననునదియే. ఇది ముఖ్యమైన మొదటి ఆజ్ఞ. – మత్తయి 22:37,38.

## మానవుని పట్ల ప్రేమ

"నిన్ను వలె నీ పొరుగు వాని ప్రేమింపవలెను."
– మత్తయి 22:39




ఇది రెండవ ఆజ్ఞ

ఈ పది ఆజ్ఞలన్నీ, ఈ రెండు గొప్ప ఆజ్ఞల్లో యిమిడి ఉన్నాయి.

ప్రేమను గురించిన గొప్ప అధ్యాయం ( 1కొరింథీ 13:1-8,13)

మనుష్యుల భాషలతోను దేవదూతల భాషలతోను నేను మాటలాడినను, ప్రేమలేని వాడనైతే మ్రోగెడు కంచును గణగణలాడు తాళమునై యుందును. ప్రవచించు కృపావరము కలిగి మర్మములన్నియు జ్ఞానమంతయు ఎరిగిన వాడనైనను, కొండలను పెకలింపగల పరిపూర్ణ విశ్వాసము గలవాడనైనను, ప్రేమలేనివాడనైతే నేను వ్యర్థుడను. బీదల పోషణ కొరకు నా ఆస్తినంతయు ఇచ్చినను, కాల్చబడుటకు నా శరీరమును అప్పగించినను, ప్రేమలేని వాడనైతే నాకు ప్రయోజనమేమియు లేదు. ప్రేమ దీర్ఘకాలము సహించును, దయచూపించును. ప్రేమ మత్సర పడదు; ప్రేమ డంబముగా ప్రవర్తింపదు; అది ఉప్పొంగదు;

అమర్యాదగా నడువదు; స్వప్రయోజనమును విచారించుకొనదు; త్వరగా కోపపడదు; అపకారమును మనస్సులో వుంచుకొనదు, దుర్నీతి విషయమై సంతోషపడక సత్యమునందు సంతోషించును. అన్నిటికి తాళుకొనును, అన్నిటిని నమ్మును; అన్నిటిని నిరీక్షించును; అన్నిటిని ఓర్చును.

ప్రేమ శాశ్వత కాలముండును. ప్రవచనములైనను నిరర్థకములగును. విశ్వాసము, నిరీక్షణ, ప్రేమ ఈ మూడును నిలుచును; వీటిలో శ్రేష్టమైనది ప్రేమయే!

## దేవుడు ప్రేమయై యున్నాడు

"దేవుడు ప్రేమాస్వరూపియై యున్నాడు, ప్రేమయందు నిలిచి యుండువాడు దేవునియందు నిలిచియున్నాడు."

*– 1 యోహాను 4:16.*

# నీవు ఇతరులకు సాక్ష్యం చెప్పాలని దేవుడు కోరుతున్నాడు



(ఇంటివద్ద, బడిలో, గుడిలో ఎక్కడబడితే అక్కడ)

"నీవు నీ యింటి వారి యొద్దకు వెళ్లి, ప్రభువు నీ యందు కనికరపడి, నీకు చేసిన కార్యములన్నిటిని వారికి తెలియజెప్పుమనెను."

– మార్కు *5:19*

## నిజమైన దేవుని బిడ్డలను తెలుసుకోవడం ఎలా?

“కాబట్టి మీరు వారి ఫలముల వలన వారిని తెలిసికొందురు. – *మత్తయి 7:20*

“ఆత్మ ఫలమేమనగా, ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము” – *గలతీ 5:22*

## నిజమైన దేవుని బిడ్డ ఇతరులను క్షమిస్తాడు.

“మనుష్యుల అపరాధములను మీరు క్షమించిన యెడల మీ పరలోకపు తండ్రియు మీ అపరాధములను క్షమించును. – *మత్తయి 6:14*

## దేవునికి అసహ్యములైనవి ఏడు

“అహంకార దృష్టియు, కల్లలాడు నాలుకయు, నిరపరాధులను చంపు చేతులును, దుర్యోచనలు యోచించు హృదయమును, కీడు చేయుటకు త్వరపడి పరుగులెత్తు పాదములును, లేనివాటిని పలుకు అబద్ధ సాక్షియు అన్నదమ్ములలో జగడములు పుట్టించువాడును.” – *సామెతలు 6:17-19*

# శరీర కార్యములు



"శరీర కార్యములు స్పష్టమైయున్నవి; అవేవనగా, జారత్వము, అపవిత్రత, కాముకత్వము, విగ్రహారాధన, అభిచారము, ద్వేషములు, కలహము, మత్సరములు, క్రోధములు, కక్షలు బేధములు, విమతములు, అసూయలు, మత్తతలు, అల్లరితో కూడిన ఆట పాటలు మొదలైనవి..... ఇట్టి వాటిని చేయువారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరని మీతో స్పష్టముగా చెప్పుచున్నాను."


*- గలతీ 5:19-24.*

".......పురుష సంయోగులైనను, దొంగలైనను, లోభులైనను." *- 1 కొరింథీ 6:9.*

యేసు తన ఆత్మతో నిన్ను నింపి శుద్ధీకరించును గాక!

"మీలో కొందరు అట్టివారైయుంటిరి గాని, ప్రభువైన యేసుక్రీస్తు నామమునను మన దేవుని ఆత్మయందును మీరు కడుగబడి, పరిశుద్ధపరచబడిన వారై నీతిమంతులుగా తీర్చబడితిరి.." *- 1 కొరింథీ 6:11.*

# నరకం నిజంగా వుంది.



చదవండి: లూకా 16:19-26

నీవు యేసును నమ్ముతున్నావన్న నిశ్చయత కలిగి యుండు. ఆయన తన జీవ గ్రంథంలో నీపేరు లిఖిస్తాడు.

"ఎవని పేరైనను జీవగ్రంథమందు వ్రాయబడినట్టు కనబడని యెడల వాడు అగ్నిగుండములో పడవేయబడును."

– ప్రకటన *20:15*

## దేవుని వద్దకు ఒకే ఒక మార్గం యేసే!

"దేవుడు మనకు నిత్య జీవమును దయచేసెను; ఈ జీవము ఆయన కుమారుని యందున్నది."

– *1* యోహాను *5:11*

"పాపము వలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తుయేసు నందు నిత్య జీవము." – రోమా *6:23*

"కుమారుని యందు విశ్వాసముంచువాడే నిత్య జీవము గలవాడు, కుమారునికి విధేయుడు కాని వాడు జీవము చూడడు గాని దేవుని ఉగ్రత వానిమీద నిలిచియుండును." – యోహాను *3:36*

"నేనే మార్గమును, సత్యమును, జీవమును, నా ద్వారానే తప్ప యెవడును తండ్రి యొద్దకు రాడు."

– యోహాను *14:6*

# పరలోకం ఒక వాస్తవమైన ప్రదేశం



ప్రకటన 21లో యోహాను దర్శనంలో ఒక కొత్త ఆకాశాన్ని ఒక కొత్త భూమిని చూశాడు.

“ఆయన వారి కన్నుల ప్రతి భాష్ప బిందువును తుడిచి వేయును, మరణము ఇక ఉండదు. దుఃఖమైనను, ఏడ్పైనను వేదనయైనను ఇక ఉండదు........అప్పుడు సింహాసనాసీనుడై యున్న వాడు - ఇదిగో సమస్తమును, నూతనమైనవిగా చేయుచున్నానని చెప్పెను.” – *ప్రకటన 21:4,5*

పరలోకములోని దేవుని వద్ద నుండి పరిశుద్ధ పట్టణమైన యెరూషలేము దిగిరావడం యోహాను చూశాడు.

“పట్టణము స్వచ్ఛమగు స్ఫటికముతో సమానమైన శుద్ధ సువర్ణముగా ఉన్నది. ఆ పట్టణపు ప్రాకారపు పునాదులు అమూల్యమైన నానావిధ రత్నములతో అలంకరింపబడియుండెను.” – *ప్రకటన 21:18,19*

## తనను విశ్వసించిన వారందరికి గృహాలు సిద్ధం చేయడానికి యేసు వెళ్లాడు

“మీ హృదయమును కలవరపడనియ్యకుడి; దేవుని యందు విశ్వాసముంచు చున్నారు. నా యందును విశ్వాసముంచుడి. నా తండ్రి యింట అనేక నివాసములు కలవు. లేని యెడల మీతో చెప్పుదును; మీకు స్థలము సిద్ధపరచ వెళ్లుచున్నాను. నేను వెళ్లి మీకు స్థలము సిద్ధపరచినయెడల నేనుండు స్థలములో మీరును ఉండులాగున మరల వచ్చి నా యొద్ద నుండుటకు మిమ్మును తీసికొని పోవుదును.”

– *యోహాను 14:3*

## ఈ సువార్తను యితరులకు చెప్పండి.

“స్వరలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి” అని యేసు చెప్పెను. – మార్కు *16:15*

“జ్ఞానము గలవారు ఇతరులను రక్షించుదురు.” – సామెతలు *11:30*

# తన బిడ్డలకు దేవుని వాగ్దానాలు

"నేను మిమ్మును విడువను, మిమ్మును ఎడబాయను." – హెబ్రీ *13:5*

"నీ మార్గములన్నిటిలో నిన్ను కాపాడుటకు ఆయన నిన్ను గూర్చి తన దూతలను ఆజ్ఞాపించును." – కీర్తన *91:11*




"నాతండ్రి చేతిలో నుండి ఎవడును వాటిని అపహరింపలేడు." యోహాను 10:29 "............నేను యుగ సమాప్తి వరకు సదాకాలము మీతో కూడ ఉన్నానని వారితో చెప్పెను" – మత్తయి *28:20*

"నీవు పొందబోవు శ్రమలకు భయపడకుము.......మరణము వరకు నమ్మకముగా ఉండుము. నేను నీకు జీవ కిరీట మిచ్చెదను."ప్రకటన 2:10 "నేను అంధకారమందు కూర్చున్నను యెహోవా నాకు వెలుగుగా నుండును." మీకా 7:8 "నాకు మొఱ్ఱ పెట్టుము నేను నీకు ఉత్తరమిచ్చెదను." – యిర్మియా *33:3.*

ప్రతి ఒక్కరు మృతుల్లోంచి లేస్తారు.

"ఒక కాలము వచ్చుచున్నది. ఆ కాలమున సమాథులలో నున్న వారందరు ఆయన శబ్దము విని మేలు చేసినవారు జీవ పునరుత్థానమునకును, కీడు చేసిన వారు తీర్పు పునరుత్థానమునకును బయటికి వచ్చెదరు."

– యోహాను *5:28,29*



క్రీస్తునందు మృతులైన వారు మొదట లేస్తారు.

"ఆ మీదట సజీవులమై నిలిచియుండు మనము వారితో కూడ ఏకముగా ప్రభువును ఎదుర్కొనుటకు ఆకాశ మండలమునకు మేఘముల మీద కొనిపోబడుదుము. కాగా మనము సదాకాలము ప్రభువుతో కూడ ఉందుము."

– *1* థెస్స *4:17*

"మెలకువగా నుండి ప్రార్థన చేయుడి; ఆ కాలమెప్పుడు వచ్చునో మీకు తెలియదు." – మార్కు *13:33*

# యేసు ఎలా వస్తాడు



"ఆయన మేఘారూఢుడై వచ్చుచున్నాడు; ప్రతి నేత్రము ఆయనను చూచును." – ప్రకటన *1:7*

అబద్ధ క్రీస్తులు, అబద్ధ ప్రవక్తలు ఉన్నారు జాగ్రత్త!

"ఎవడైనను – ఇదిగో క్రీస్తు ఇక్కడ ఉన్నాడు, అక్కడ ఉన్నాడు అని చెప్పిన యెడల నమ్మకుడి......ఎవరైనను, ఇదిగో అరణ్యములో ఉన్నాడని మీతో చెప్పినను నమ్మకుడి." – మత్తయి *24:23,26*

ఆకాశ మేఘముల మీద యేసు త్వరగా వస్తాడు.

"మెరుపు తూర్పున పుట్టి పడమటి వరకు ఏలాగు కనబడునో ఆలాగే మనుష్యకుమారుని రాకడయు నుండును........మనుష్య కుమారుడు ప్రభావముతోను మహా మహిమతోను ఆకాశ మేఘారూఢుడై వచ్చుట చూచి, భూమి మీద నున్న సకల గోత్రములవారు రొమ్ము కొట్టుకొందురు." – మత్తయి *24:27,30*

# కాపరి కీర్తన (కీర్తన 23)

యెహోవా నా కాపరి నాకు లేమి కలుగదు. పచ్చికగల చోట్లను ఆయన నన్ను పరుండజేయుచున్నాడు. శాంతికరమైన జలములయొద్ద నన్ను నడిపించు చున్నాడు. నా ప్రాణమునకు ఆయన సేదదీర్చుచున్నాడు. తన నామమును బట్టి నీతిమార్గములలో నన్ను నడిపించుచున్నాడు. గాఢాంధకారపులోయలో నేను సంచరించినను ఏ అపాయమునకు భయపడను. నీవు నాకు తోడై యుందువు నీ దుడ్డుకఱ్ఱయు నీ దండమును నన్ను ఆదరించును. నా శత్రువులయెదుట నీవు నాకు భోజనము సిద్ధపరచుదువు. నూనెతో నా తల అంటియున్నావు. నా గిన్నె నిండి పొర్లుచున్నది. నేను బ్రదుకు దినము లన్నియు కృపాక్షేమములే నా వెంట వచ్చును. చిరకాలము యెహోవా మందిరములో నేను నివాసము చేసెదను.

దేవుని వాక్యం నుండి మరిన్ని పాఠాలు కావాలన్న ఆసక్తి గనుక నీకు ఉంటే ప్రచురణ కర్తకు వ్రాయండి.

**ఉచితము–అమ్మబడదు**

10-21 SI

2233 Telugu WTG